# ప్రధాన డిమాండ్స్‌పై కుదిరిన ఒప్పందం - వాయిదా పడిన డిసెంబరు 11, 12 సమ్మె

**- బిఎస్ఎన్ఎల్ఇయు**

సోదరీ సోదరులారా!

బిఎస్ఎన్ఎల్ఇయు ఐక్యవేదికతో 8.10.2008 మరియు 10.12.2008న చర్చలు జరిపి, మేనేజిమెంటు ఈ క్రింది హామీలు ఇచ్చింది.

**1) 15-12-2008న వేతన సవరణపై ప్రాథమిక చర్చలు:** డిఓటి నుండి ఇంతవరకూ గైడ్‌లైన్స్ రానప్పటికీ, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ సెక్రటరీ సమర్పించిన మెమొరాండంపై 15.12.2008న ప్రాథమిక చర్చలు జరిపేందుకు మేనేజిమెంటు అంగీకరించింది.

**2) ఇంటరిమ్ రిలీఫ్:** నేషనల్ కౌన్సిల్ నిర్ణయం ప్రకారం ఈ సమస్య డిఓటికి రిఫర్ చేయబడింది. (6వ వేతన సంఘం కానీ, ప్రభుత్వరంగ సంస్థల ఎగ్జిక్యూటివ్స్ వేతన సవరణ కమిటీ గానీ, ఇంటరిమ్ రిలీఫ్‌ను సిఫార్సు చేయలేదని మేనేజిమెంటు వాదించింది. అయినప్పటికీ డిఓటితో సంప్రదించి ఫైలు వాపసు తెప్పించుకొని ఈ సమస్యపై ఒక నిర్ణయం తీసుకుంటామని డైరెక్టర్ (హెచ్ఆర్‌డి) ఈ చర్చల సందర్భంగా హామీ ఇచ్చారు.)

**3) ఎగ్జిక్యూటివ్స్ - నాన్ ఎగ్జిక్యూటివ్స్ వేతనాల వ్యత్యాసం తగ్గింపు:** వేతన సవరణ చర్చల సందర్భంగా ఈ డిమాండ్‌పై చర్చించేందుకు మేనేజిమెంటు అంగీకరించింది.

**4) కనీస బోనస్ రూ. 10,000 చెల్లింపు:** బిఎస్ఎన్ఎల్ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి కారణంగా కనీస బోనస్ రూ. 7000కు బదులు రూ. 10,000 చెల్లించే స్థితి లేదని మేనేజిమెంటు అన్నది. బిఎస్ఎన్ఎల్ ఆదాయం, లాభం, గ్రేడింగ్ గణనీయంగా తగ్గినందున ఈ పరిస్థితి ఏర్పడిందన్నది. వేతన సవరణ జరిగి ఉంటే ఇప్పుడున్న విధానం ప్రకారం కూడా రూ. 10,000 చెల్లించాల్సి వచ్చేదని, కాబట్టి గత సంవత్సరం చెల్లించిన విధంగా రూ. 10,000 చెల్లించాలని యూనియన్ అన్నది. ఈ డిమాండ్ పై ఇప్పటికి మేనేజిమెంటు అంగీకరించకపోయినా, యూనియన్ తన కృషిని కొనసాగిస్తుంది.

**5) పే ఎనామలీ కమిటీ రిపోర్టు అమలు:** ఫైలు డిఓటి నుండి ఇంకా రాలేదని, డిఓటితో సంప్రదించి ఫైలు వాపసు తెప్పించుకుని నిర్ణయం తీసుకుంటామని మేనేజిమెంటు హామీ ఇచ్చింది. (పే ఎనామలీస్ పరిష్కారంపై నిర్ణయించే అధికారం బిఎస్ఎన్ఎల్‌కు ఉన్నదని డిఓటి మరియు డిపిఇలు నిర్ణయించినట్లు డిఓటి అధికారులు సెప్టెంబరు 2008లో బిఎస్ఎన్ఎల్ఇయు జనరల్ సెక్రటరీకి తెలియజేశారు. కానీ ఈ ఫైలు ఇంకా డిఓటి వద్దనే ఉన్నది.)

**6) ప్రమోషన్ పాలసీ అమలు:** కొత్త ప్రమోషన్ పాలసీ పై కమిటీలో కుదిరిన ఒప్పందాన్ని 15 రోజులలోగా బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు కమిటీ ఆమోదానికి సమర్పించేందుకు ప్రయత్నిస్తామని మేనేజిమెంటు హామీ ఇచ్చింది. (మేనేజిమెంటు కమిటీ ఆమోదించిన అనంతరం బిఎస్ఎన్ఎల్ బోర్డు, ఆ తరువాత డిఓటి ఈ ఒప్పందాన్ని ఆమోదించాలి. ఆ తరువాతనే కొత్త ప్రమోషన్ పాలసీ అమలుకు ఆర్డర్సు వస్తాయి.)

**7) ప్రమోషన్లు/అప్‌గ్రేడేషన్లలో ఎస్.సి./ఎస్.టి. రిజర్వేషన్ల అమలు:** ఈ విషయంలో రాజ్యాంగం కల్పించిన రక్షణలన్నీ అమలు చేస్తామని మేనేజిమెంటు హామీ ఇచ్చింది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ఎస్.సి./ఎస్.టి. ఉద్యోగులకు ఇతరుల కన్నా ముందుగా టైంబౌండ్ ప్రమోషన్లు ఇచ్చేందుకు గల అవకాశాలను వివరిస్తూ 10.12.2008న ఒక లెటరును మేనేజి మెంటుకు బిఎస్ఎన్ఎల్ఇయు ఇచ్చింది. స్టేట్ ట్రేడింగ్ కార్పోరేషన్‌లో టైం బౌండ్ ప్రమోషన్ ఎస్.సి./ఎస్.టి. ఉద్యోగులకు ఇతరుల కన్నా ఒక సంవత్సరం ముందే ఇచ్చే విధానం అమలులో ఉన్నదని ఈ లెటరులో మేనేజిమెంటుకు తెలియజేసింది.

**8) క్యాజువల్ లేబర్ రెగ్యులరైజేషన్:** నేషనల్ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయం అమలుకు తగు చర్యలు తీసుకుంటామని మేనేజిమెంటు అన్నది. (క్యాజువల్ లేబర్ రెగ్యులరైజేషన్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును దృష్టిలో వుంచుకొని ఒక కొత్త విధానాన్ని రూపొందించేందుకు నేషనల్ కౌన్సిల్‌లో మేనేజిమెంటు అంగీకరించింది.)

**9) కాంట్రాక్టు లేబర్ సమస్యలు:** కాంట్రాక్టు లేబర్‌కు చట్టం ప్రకారం ఇవ్వాల్సిన హక్కులు, సౌకర్యాలన్నింటినీ అమలుచేయాలని ఆర్డర్సు ఇచ్చినట్లు మేనేజిమెంటు చెప్పింది.

**10) కంపాషనేట్ అపాయింట్‌మెంట్సు సరళీకరణ:** సుప్రీంకోర్టు తీర్పు మరియు డిఓపి&టి ఆర్డర్సు ప్రకారం ఔట్‌సైడ్ కోటాలో 5% మించి కంపాషనేట్ అపాయింట్‌మెంట్సు ఇవ్వటం సాధ్యం కాదని, ప్రస్తుతం అమలులో వున్న గైడ్‌లైన్స్‌ను సంవత్సరం తరువాత సమీక్షించాలని నేషనల్ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాన్ని అమలుచేస్తామని మేనేజిమెంటు అన్నది.

**11) ఆర్ఎం/టిఎస్ఎంలకు ప్రెసిడెన్షియల్ ఆర్డర్సు:** డిఓటిలో టిఎస్ఎంలుగా చేసి బిఎస్ఎన్ఎల్ లో రెగ్యులర్ అయి వారికి సంబంధించిన అవసరమైన సమాచారం 19 సర్కిల్స్ నుండి బిఎస్ఎన్ఎల్ కార్పోరేట్ ఆఫీసుకు చేరిందని (ఇందులో ఆంధ్రప్రదేశ్ సర్కిల్ కూడా ఉంది), దీనిని ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్ ఇచ్చేందుకు డిఓటికి పంపించామని, మిగతా సర్కిల్సు నుండి సమాచారం త్వరగా సేకరించేందుకు, ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్ త్వరగా ఇచ్చేందుకు తగు చర్యలు తీసుకుంటామని మేనేజిమెంటు హామీ ఇచ్చింది.

**12) సీనియర్ టిఓఏ/టిఎం/గ్రేడ్-4 తదితర పే స్కేల్సు అప్‌గ్రెడేషన్:** దీనిపై సంబంధిత కమిటీలో చర్చలు జరుగుతున్నాయి.

సమస్యలు పరిష్కరించేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తామని, కాబట్టి సమ్మె నోటీసును ఉప సంహ రించుకోవాలని మేనేజిమెంటు విజ్ఞప్తి చేసింది. సమస్యల పరిష్కారానికి మేనేజిమెంటు కొంత ముందుకు వచ్చినందున డిసెంబరు 11, 12 సమ్మెని వాయిదా వేయాలని బిఎస్ఎన్ఎల్ఇయు ఐక్యవేదిక నిర్ణయించింది.

ఈ ఒప్పందంలో మేనేజిమెంటు ఇచ్చిన హామీల అమలుకు బిఎస్ఎన్ఎల్ఇయు ఐక్యవేదిక తన కృషిని కొనసాగిస్తుంది

అభినందనలతో...

**బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ యూనియన్**

BSNLEU

**.....................................జిల్లా శాఖ**